క్లుప్తంగా

వెండి కిరీటాల బహూకరణ



శఠారి, కిరీటాలను అందజేస్తున్న దాతలు

మనుబోలు : మనుబోలు పడమటి వీధిలోని కోదండ రామాలయానికి దాతలు బుధవారం వెండి శఠారి, కిరీటాలను బహూకరించారు. గ్రామానికి చెందిన ఉచ్చూరు లక్ష్మీనరసారెడ్డి, తనూజమ్మ దంపతులు వీటిని అందించారు. అర్చకుడు సుబ్రహ్మణ్యం శర్మ సీతారాములకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం కిరీటాలను అలంకరించారు. ఉభయకర్తలుగా కాండ్ర నరసారెడ్డి, శాంతి దంపతులు వ్యవహరించారు.

వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం



తాటిపర్తి గ్రామంలో..

పొదలకూరు : మండలంలోని తాటిపర్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో పామూరు లచ్చారెడ్డి, బొర్రా పరమేశ్వర్ రెడ్డి, పరంధామిరెడ్డి, పామూరు నారాయణ రెడ్డి, ఆర్.పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• పట్టణంలోని అగచాట్లపురం, శింగయ్య చేను తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కాలనీలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విద్యుత్ తీగల సమస్యలను పరిష్కరించిన వైనాన్ని వివరించారు. అనంతరం మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించే కరపత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, వార్డుసభ్యులు కండే వాసు, ఎస్‌కే ఖాదర్, వాకాటి శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

రాములోరి వైభవం.. భక్తుల తన్మయం

శ్రీరామ నవమి వేడుకలు కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు విశేషంగా తరలివచ్చి సీతారాములను దర్శించుకున్నారు. పలు ఆలయాల్లో కమనీయంగా సాగిన సీతారాముల కల్యాణాన్ని భక్తులు తిలకించి తన్మయం చెందారు. భారీ ఎత్తున జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



పొదలకూరు : స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు



ఇందుకూరుపేటలో సీతారాముల కల్యాణోత్సవం

నేత్రపర్వం.. సీతారాముల కల్యాణం

పొదలకూరు : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీశిరిడీ సాయిబాబా మందిరంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. వందలాది మంది భక్తులు కల్యాణాన్ని తిలకించేందుకు హాజరయ్యారు. ఉభయకర్తలుగా దేవినేని నాగేశ్వరరావు దంపతులు వ్యవహరించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు కల్యాణాన్ని జరిపించారు. ఉదయం కాగడా హారతితో మందిరంలో ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. అనంతరం నగర సంకీర్తన గావించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. తన్నీరు సుందరరాజా కుమార్తె జైవాసవి ఆలపించిన సాయినాథుని సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో మందిర సేవా సమితి సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

రామ మందిరంలో..

పట్టణంలోని రామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెట్టారు.

వేడుకగా..

ఇందుకూరుపేట : శ్రీరామనవమి పర్వదినాన్ని మండల వాసులు వేడుకగా జరుపుకున్నారు. మండలంలోని కొత్తూరు, ఇందుకూరుపేట, నరసాపురం, జగదేవిపేట, గంగపట్నం, పల్లిపాడు తదితర గ్రామాల్లోని రామాలయాల్లో విశేష పూజలు జరిపారు. కల్యాణోత్సవాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. వీధుల్లో చలువ పందిళ్లు వేసి పప్పు పానకాలు, ప్రసాదాలు పంచిపెట్టారు. గ్రామ వీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ, కర్పూర హారతులు పట్టారు. ఇందుకూరుపేట రామాలయంలో సీతారాముని కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గురజాల సోదరులు వ్యవహరించారు. కొత్తూరులోని శ్రీరామ మందిరంలో కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఉభయదాతలుగా కైలాసం శ్రీనివాసులురెడ్డి, లావణ్య దంపతులు వ్యవహరించారు.

అన్నదానం

కొడవలూరు : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నార్తురాజుపాళెంలో ఉన్న 'వనమా శేషయ్య-పద్మావతమ్మ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో స్థానిక ట్రస్ట్ భవన్‌లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దొరడ్ల సత్యనారాయణ, లలితమ్మ దంపతులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీరామ నవమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దొరడ్ల శశిధర్, వెంకట సుప్రజ, ఉదయ్‌కిరణ్, కాంచన లక్ష్మి, సిద్దా లక్ష్మి, తనూజ, రామకృష్ణ పాల్గొన్నారు.

రామనవమి వేడుకల్లో మంత్రి కాకాణి

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని ఆర్‌వైపాళెం రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో బుధవారం పాల్గొన్నారు. తొలుత ఆలయ మర్యాదలతో గ్రామస్తులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బూసుపల్లి చిన్నపరెడ్డి, గజ్జెల సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.



కొడవలూరు : నార్తురాజుపాళెం ట్రస్ట్ భవన్‌లో అన్నదాన కార్యక్రమం



పొదలకూరు : రామాలయంలో పూజలు చేస్తున్న మంత్రి కాకాణి

వడగాలులతో అప్రమత్తంగా ఉండండి

• తహసీల్దార్ చిరంజీవి



మనుబోలు : మండల పరిధిలో ఎండల తీవ్రతతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ చిరంజీవి సూచించారు. మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ ఎండల తీవ్రత గత కొన్ని రోజులుగా విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. చిన్నారులు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్య రీత్యా తాగునీరు, కొబ్బరినీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్‌ఎస్ ద్రావణాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. మద్యం, టీ, కాఫీలకు దూరంగా ఉండాలని తెలిపారు.

నేడు ప్రసన్నకుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు

కోవూరు : వైఎస్సార్‌సీపీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం ఉదయం 11.04 నిమిషాలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా కుటుంబసభ్యులతో కలిసి వెళ్లి నామినేషన్ వేస్తారు.

జగనన్నది జనరంజక పాలన



పార్టీలో చేరిన వారితో రజత్‌కుమార్‌రెడ్డి, నాయకులు

ఇందుకూరుపేట : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది జనరంజక పాలన అని వైఎస్సార్‌సీపీ కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో నల్లపరెడ్డి రాహిన్‌రెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, బట్టేపాటి నరేంద్రరెడ్డి తదితర నాయకులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని, మరోసారి ఆయన్ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తాతా సురేంద్ర, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసాపురంలో బీజేపీ, టీడీపీ నుంచి సుమారు 110 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి రజత్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెందేటి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి బిడ్డగా అవకాశం ఇవ్వండి

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : మీ ఇంటి బిడ్డగా మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆల్తుర్తి, ఆర్‌వైపాళెం, అంకుపల్లి, వెంకటాపురం, పర్వతాపురం, పులికల్లు, వావింటపర్తి, ఊసపల్లి గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మంత్రికి మహిళల నుంచి ఘనస్వాగతం లభించింది. పులికల్లులో గిరిజన మహిళలు పూలతో స్వాగతం పలికారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన తన కుటుంబాన్ని సర్వేపల్లిలో రెండు పర్యాయాలు ఆదరించి ఎమ్మెల్యేను చేసినట్లు చెప్పారు. ప్రజల అండదండలు, జగన్‌మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో మంత్రినై గ్రామాలను అభివృద్ధి చెసినట్లు తెలిపారు. మహిళల ఆదరణ మరువలేనని, వైఎస్సార్‌సీపీకి మహిళలే బలమన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ నిర్మలమ్మ, పార్టీ నేతలు కోనం చినబ్రహ్మయ్య, ఎస్.మంజుల, ఎనిమిరెడ్డి పెంచలరెడ్డి, బూసుపల్లి చిన్నపరెడ్డి, జి.నారాయణ రెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, శ్రీనివాసులు(యర్రయ్య), నెట్టెం భాస్కర్‌నాయుడు, కొత్తలూరు కోటేశ్వరరావు, ఎం.మాల్యాద్రి పాల్గొన్నారు.



పులికల్లులో మంత్రి కాకాణికి ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు

అంకుపల్లిలో చేరికలు

మండలంలోని అంకుపల్లి ఎస్సీ కాలనీలో పది కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి కాకాణి సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో కాసరం రామిరెడ్డి, పెంచలనారాయణరెడ్డి, కాసరం లోకనాథం, అనెం మస్తానయ్య, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పోలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

వలంటీర్ల సామూహిక రాజీనామా

పొదలకూరు : పట్టణంలోని సచివాలయం బిట్-3 పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు బుధవారం సామూహిక రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగికి తమ రాజీనామా లేఖలను అందజేశారు. వలంటీర్ల సేవలను ప్రతిపక్ష పార్టీలు వక్రీకరిస్తున్న నేపథ్యంలో తాము రాజీనామాలు చేసినట్లు వారు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు.



రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

కురిచెర్లపాడులో మంత్రి ఎన్నికల ప్రచారం నేడు

వెంకటాచలం : మండలంలోని కురిచెర్లపాడు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య బుధవారం తెలిపారు. సాయంత్రం 5 గంటలకు కురిచెర్లపాడు, ఇస్లాంపేట గ్రామాల్లోని అన్ని కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

వెంకటాచలంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రం

వెంకటాచలం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నేటి నుంచి ఈనెల 25వ తేదీ వరకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల్లోగా అభ్యర్థుల నామినేషన్లను స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.



నామినేషన్ల స్వీకరణ కేంద్రం

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు : మండలంలోని అలగానిపాడు గ్రామానికి చెందిన వలంటీర్లు బుధవారం తమ ఉద్యోగానికి రాజీనామా చేసి నెల్లూరులో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ప్రసన్న పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు సేవ చేసుకుంటున్న తమపై ప్రతిపక్షాలు లేనిపోని నిందలు మోపడం దారుణమన్నారు. పింఛన్లు ఇవ్వకుండా చేయడాన్ని నిరసిస్తూ రాజీనామా చేసినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గండవరపు వివేక్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



పొదలకూరు : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఎస్‌ఎఫ్‌ఓ వరకుమార్ పర్యవేక్షణలో సిబ్బంది డెమో ద్వారా అగ్నిప్రమాదాలు సంభవిస్తే ప్రాథమికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. మంటలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక ఉద్యోగులు పాల్గొన్నారు.